క్లుప్తంగా

మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

వెల్గటూర్: వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీ చైర్‌పర్సన్ గొల్లపల్లి శిరీష అన్నారు. గతేడాది హరితహారంలో భాగంగా పాఠశాలలో నాటిన 100 మొక్కలు వేసవిసెలవుల్లో ఎండిపోకుండా నిత్యం నీరుపట్టి వాటిని సంరక్షిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. హెచ్‌ఎం చందూరి రాజిరెడ్డి మార్గనిర్దేశంలో పాఠశాల పార్ట్‌టైం స్వీపర్ రాజ్ మహ్మద్‌తో పాటు మరి కొంతమంది కలిసి నిత్యం మొక్కలను సంరక్షిస్తున్నారు. విద్యార్థులకు కొన్ని మొక్కలు దత్తత ఇవ్వడంతో వారిలో సంరక్షణ బాధ్యత, మొక్కల ఎదుగుదలపై అవగాహన, బాధ్యత తెలుస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధిలో నిరంతరం కృషిచేస్తున్న పాఠశాల విద్యాకమిటీ చైర్‌పర్సన్ గొల్లపల్లి శిరీషను హెచంఎం రాజిరెడ్డితో పాటు పలువురు అభినందించారు.

దోస్త్ దరఖాస్తులకు ఇంటింటా ప్రచారం



ఇంటింటా ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

ఇబ్రహీంపట్నం: దోస్త్ దరఖాస్తులకు మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా తిరిగి ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆదివారం అవగాహన కల్పించారు. డిగ్రీలో చేరేందుకు జూన్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరితే ఆధునిక సౌకర్యాలతో పాటు స్కాలర్‌షిప్ సౌకర్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు అసిస్టెంట్ ప్రొఫెసర్లు కె.వెంకయ్య, రాజేందర్, గణేష్ పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నితీన్

రాయికల్: వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారని బస్తీ దవాఖాన వైద్యుడు డాక్టర్ నితీన్ అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలోని 11వ వార్డులో బాలికలకు, మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మ్యాకల అనురాధ, స్టాఫ్‌నర్సు వసంత, అంగన్‌వాడీ కార్యకర్తలు వనిత, ఆర్‌పీ జ్యోత్స్న, సిబ్బంది నవ్యశ్రీ, ఆశాకార్యకర్త వసంత, పాల్గొన్నారు.

ఫిర్యాదు దారులు నేరుగా స్టేషన్‌కు రావాలి



రాయికల్: పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఫిర్యాదుదారులు నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని ఎస్సై అజయ్ అన్నారు. ఆదివారం రాయికల్ ఠాణాలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఫిర్యాదుదారులు దళారులను నమ్మి మోసపోవద్దని నేరుగా స్టేషన్‌కు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని మత్తుపదార్థాలకు అలవాటు పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భగవద్గీత ప్రచారం

ధర్మపురి: మండలంలోని దమ్మన్నపేటలో ఆదివారం లోక కల్యాణార్థం భగవద్గీత త్రైత సిద్ధాంత గ్రంథాలను, జ్ఞాన ధర్మప్రచారం చేశారు. లక్ష్మెట్టిపేట, కొడిమ్యాల సేవాసమితి ఆధ్వర్యంలో భగవద్గీతను ఇంటింటా ప్రచారం చేసి గ్రంథాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు ఆర్.రాజు, రాకేశ్, ఎంరాజు, విక్రమ్ దీక్షిత్, సునీత, రవళి, స్వాతి, ఉమా సంధ్యారాణి తదితరులున్నారు.

రామాలయంలో పూజలు



కథలాపూర్: ఢిల్లీలో పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధాని మోదీ ప్రారంభించిన సందర్భంగా కథలాపూర్ మండలం దూలూర్ గ్రామంలోని రామాలయంలో ఆదివారం బీజేపీ నాయకులు పూజలు చేశారు. ప్రధాని మోదీ దేశానికి మరిన్ని సేవలు అందించాలని కోరారు. అనంతరం యువకులకు క్రికెట్ బ్యాట్‌లు పంపిణీ చేశారు. బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్‌రెడ్డి, సర్పంచ్ దయ్యలక్ష్మీనర్సయ్య, నాయకులు చీర్నం రాజారెడ్డి, మేడిపెల్లి గంగాధర్, తిపిరెడ్డి చిన్నారెడ్డి, కొడిపెల్లి అనిల్‌రెడ్డి, మీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేసేదెప్పుడో?

- ప్రమాదకరంగా చెరువులు, కుంటలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- మంజూరైన నిధులు
- నామమాత్రంగా పనులు చేసి వదిలేసిన కాంట్రాక్టర్లు
- వచ్చే వర్షాకాలంలో భారీవర్షాలకు పొంచిఉన్న ప్రమాదం

గతేడాది కురిసిన భారీవర్షాలకు చెరువులు, కుంటలు నిండి మత్తళ్లు దుంకాయి. కొన్నిచోట్ల చెరువు కట్టలు తెగి పొలాలు నీటమునిగాయి. కానీ అధికారులు తెగిన కుంటలకు, చెరువులకు మరమ్మతులు చేపట్టకపోవడంతో తెగిన కుంటలు, చెరువులతో భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని, తాత్కాలిక మరమ్మతులతో ప్రస్తుతం నీటినిల్వలను కాపాడుకుంటున్నామని, అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టకపోతే వచ్చే వర్షాకాలం భారీ వర్షాల ధాటికి కుంటలు, చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని ఇబ్రహీంపట్నం మండల రైతులు వాపోతున్నారు.



ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలో తెగిపోయిన తుమ్మలకుంట చెరువు

ఇబ్రహీంపట్నం: మండలంలోని 17 గ్రామాల్లో 51 చెరువులు, కుంటలు ఉన్నాయి. గత వర్షాకాలం భారీగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండి ప్రమాదస్థాయికి చేరాయి. కొన్ని గ్రామాల్లో కుంటలు తెగిపోగా ఇబ్రహీంపట్నం, వర్షకొండ పెద్ద చెరువు నిండుగా మారి కట్ట తెగిపోయే పరిస్థితికి చేరడంతో రాత్రికి రాత్రే జేసీబీ సాయంతో మత్తడి వద్ద కట్టలు తెంపి నీటిని బయటకు వదిలేశారు. భారీ వర్షాల ధాటికి తెగిన కుంటలు, చెరువులకు ఇప్పటి వరకు మరమ్మతులు చేయకపోవడంతో వచ్చే వర్షాకాలంలో చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండి కట్ట తెగిపోయే ప్రమాదం ఉంది. అధికారులకు ప్రమాదం పొంచి ఉందన్న విషయం తెలిసినప్పటికీ నిధులు లేక మరమ్మతులు చేయకుండా మిన్నకుండిపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రమాదస్థాయిలో ఉన్న చెరువులు, కుంటలకు నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. లేకపోతే వచ్చే వర్షాకాలంలో మండలంలోని కొన్ని చెరువులు, కుంటలు తెగిపోయే పరిస్థితి ఉందని మండల ప్రజలు వాపోతున్నారు.

నిధులు మంజూరు...

మండలంలోని కొన్ని చెరువులు, కుంటలకు మరమ్మతులు చేసేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు నిధులు మంజూరు చేశారు. ఇందులో కొన్ని చెరువులకు కాంట్రాక్టర్ నామమాత్రంగా మరమ్మతులు చేపట్టి వదిలేశాడు.

- వర్షకొండలోని కొత్తకుంట చెరువు మరమ్మతులకు రూ.1.36 లక్షలు నిధులు మంజూరైనా ఇప్పటికీ పనులు చేపట్టలేదు.
- వేములకుర్తిలోని తుమ్మలకుంట చెరువు గత వర్షకాలంలో తెగిపోగా దీని మరమ్మతులకు రూ.4.12 లక్షలు మంజూరు చేసినప్పటికీ ఇంకా పనులు మొదలు కాలేదు.
- ఇబ్రహీంపట్నం పెద్దచెరువు కట్ట మత్తడి తెగిపోవడంతో మరమ్మతులు చేసి కట్టవెడల్పు విస్తరించేందుకు రూ.2.40 లక్షలు నిధులు మంజూరు చేశారు. కాగా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ మత్తడి వద్ద నామమాత్రంగా పనులు చేసి కట్ట వెడల్పు విస్తరించకుండానే పనులు నిలిపివేశారు.
- అమ్మక్కపేట సాంబశివుని కుంటచెరువు కట్ట తెగిపోగా మరమ్మతులకు రూ.1.22 లక్షలు మంజూరు కాగా ఇంకా పనులు మొదలు కాలేదు.



వర్షకొండ పెద్దచెరువు కట్ట పొంచి ఉన్న ప్రమాదం

- ఎర్రాపూర్ ఈదుల కుంట మరమ్మతులకు రూ.4 లక్షలు మంజూరు కాగా ఇంకా పనులు మొదలు కాలేదు.
- వర్షకొండ పెద్దచెరువు తూము, షెట్టర్, తూము వాల్స్ మరమ్మతులు చేపట్టేందుక రూ.22.50 లక్షలు మంజూరు కాగా ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. ఇబ్రహీంపట్నం, వర్షకొండ పెద్ద చెరువులు కావడంతో వీటిని వెంటనే అధికారులు చొరవ చూపి మరమ్మతులు చేపట్టకపోతే వచ్చే వర్షాకాలంలో తెగిపోయే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



వర్షకొండ పెద్ద చెరువు గత వర్షాకాలంలో పూర్తిస్థాయిలో నిండిపోయింది. కొద్దిలో ప్రమాదం తప్పింది. మరమ్మతులకు నిధులు మంజూరైనా ఇప్పటికీ పనులు చేపట్టలేదు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున చెరువు నిండి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు శ్రద్ధచూపి మరమ్మతులు చేపట్టాలి.

– దోమకొండ చిన్న రాజన్న రైతు, వర్షకొండ

కట్టను విస్తరించాలి



ఇబ్రహీంపట్నం పెద్దచెరువు గత వర్షాకాలంలో తెగిపోయే పరిస్థితి నెలకొనడంతో మత్తడి వద్ద జేసీబీతో కట్టను తెంపాం దీంతో ప్రమాదం తప్పింది. మరమ్మతులకు నిధులు మంజూరు కాగా మత్తడి వద్ద కాంట్రాక్టర్ మోరం పోసి వెళ్లిపోయాడు. కట్టను వెడల్పుచేస్తే భవిష్యత్‌లో ప్రమాదం జరగకుండా ఉంటుంది.

– నేమూరి లత, సర్పంచ్, ఇబ్రహీంపట్నం

మరమ్మతులు పూర్తిచేయిస్తాం



మండలంలో ఎక్కడైతే చెరువులు, కుంటలు తెగిపోయి ప్రమాదస్థాయికి చేరాయో వాటిని గుర్తించి నిధులు మంజూరైన చెరువులు, కుంటలకు కాంట్రాక్టర్లతో జూన్ 12 వరకు పనులు పూర్తిచేయిస్తాం. కొన్ని చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరుకు అంచనాలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాం.

– వెంకటేశ్వర్లు, ఈఈ, ఇరిగేషన్‌శాఖ, మెట్‌పల్లి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదవాలి



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

రాయికల్: పద్మశాలీ సంఘం విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలోని మార్కండేయ భవనంలో పోపా ఆధ్వర్యంలో పదోతరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు మట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగలన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ చెన్న అనంతం, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం, ప్రధానకార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ, పోపా అధ్యక్షుడు సింగని రాందాస్, ప్రధానకార్యదర్శి ఎలిగేటి రాజ్‌కిశోర్, నాయకులు శ్రీరామ సత్యనారాయణ, సిరిపురం రఘు, జక్కుల రవీందర్, చిలువేరి నర్సయ్య, మామిడాల శోభారాణి, మోర హేమలత, తదితరుల పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందించాలి



మాట్లాడుతున్న ఎస్సై ఉమాసాగర్

ఇబ్రహీంపట్నం: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఎస్సై ఉమాసాగర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో మండల ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్సై ఉమాసాగర్ హాజరై మాట్లాడారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రథమచికిత్సచేసి పెద్దాస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడాలని కోరారు. డాక్టర్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతు.. బ్రెయిన్‌స్ట్రోక్, పెరాలసిస్, ఎల్4, ఎల్5, సయాటికాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పెంట లింబాద్రి, ప్రధాన కార్యదర్శి గంగనర్సయ్య, కోశాధికారి కోటగిరి విజయ్‌కుమార్, సెక్రటరీ అశోక్, శ్రీహరి, న్యూరో హస్పిటల్ మేనేజ్‌మెంట్ గంగాధర్, కృష్ణ, మండల ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



వెంకటయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

వెల్గటూర్: మండలంలోని రాజక్కపల్లికి చెందిన మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు దొరిశెట్టి వెంకటయ్య సతీమణి దొరిశెట్టి శంకరమ్మ (68) అనారోగ్యంతో గురువారం మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదివారం పరామర్శించి సానుభూతి తెలిపారు. వారి వెంట వెల్గటూర్ సర్పంచ్ మేరుగు మురళిగౌడ్, కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూదరి రమేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

మల్యాల: అకాల మరణం చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త కొండ శేఖర్ కుటుంబానికి అండగా నిలుస్తామని కరీంనగర్ మాజీ కార్పొరేటర్ అర్ష మల్లేశ్ అన్నారు. మల్యాల మండలం ఒబులాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త కొండ శేఖర్ ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వెంట సర్పంచ్ పాస్నం సరోజన గౌడ్, నాయకులు మారంపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ధర్మపురి: పూట గడవడమే కష్టంగా ఉన్న నిరుపేదరాలికి నెలకు సరిపడ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మండలంలోని దమ్మన్నపేటకు చెందిన అరికిల్ల లచ్చవ్వకు అదే గ్రామానికి చెందిన కూరగాయల నాగరాజు లక్ష్మి దంపతుల కుమారుడు విరాట్ పుట్టిన రోజు సందర్భంగా నిత్యావసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్నారు.

కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

జగిత్యాలరూరల్: రాష్ట్రప్రభుత్వం కులసంఘాల అభివృద్ధికి కృషిచేస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. ఆదివారం జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేటలో రూ.30లక్షలతో నిర్మించే మున్నూరుకాపు సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుల సంఘాల భవన నిర్మాణాలకు ప్రత్యేకంగా నిధులు వెచ్చిస్తోందన్నారు. బీసీల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం బీఎల్‌ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. మున్నూరుకాపు సంఘ నాయకులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతను ఘనంగా సన్మానించారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షుడు కొండ దేవయ్య, బాది నేని రాజేందర్, నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బండారి రాజ్‌కుమార్, ప్రధానకార్యదర్శి తోట మల్లికార్జున్, ఎంపీపీ లక్ష్మీ, సర్పంచ్ రౌతు జయ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జాదవ్‌అశ్విని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, సర్పంచ్ జీవన్‌రెడ్డి, ఎంపీటీసీ భారతీ రవీందర్, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో ఎల్లమ్మ పట్నాలు

రాయికల్: మండలంలోని అయోధ్య గ్రామం ఎల్లమ్మ ఆలయంలో ఎల్లమ్మ పట్నాలు, బోనాల మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలుచేశారు. గ్రామంలోని మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

జగిత్యాలఅగ్రికల్చర్: జగిత్యాల సింగిల్‌విండో కార్యాలయంలో సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు ఆదివారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. సబ్సిడీపై భూసారాన్ని పెంచే జనుము, జీలుగ పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తున్నామన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ.. పంట దిగుబడి సాధించేందుకు పచ్చిరొట్ట విత్తనాలు వాడాలని సూచించారు. రసాయన ఎరువులను వీలైనంతగా తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్లు పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, సందీప్‌రావు, ఎంపీపీ లక్ష్మీ, జెడ్పీటీసీ మహేశ్, రైతుబంధు కన్వీనర్లు రవీందర్‌రెడ్డి, శంకర్, నాయకులు పాల్గొన్నారు.

30న దుర్గా దేవి ఆలయం ప్రథమ వార్షికోత్సవం

కోరుట్లటౌన్: పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ శ్రీ దుర్గాదేవి ఆలయం ప్రథమ వార్షికోత్సవం వేడుకలు ఈనెల 30న మంగళవారం నిర్వహిస్తున్నట్లు కౌన్సిలర్ పెండెం గణేశ్ ఆదివారం తెలిపారు. ఉదయం గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహ పూజ, చండీహవనం నిర్వహిస్తామన్నారు. దుర్గా మాతకు ఫల పంచామృతంతో అభిషేకం, ఒడిబియ్యం సమర్పణ, పూర్ణాహుతి అనంతరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, భక్తులు వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

నేడు తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలపై సమావేశం

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు జూన్ 2 నుంచి 22 తేదీవరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రభు ఆదివారం తెలిపారు. సమావేశానికి మండల ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

మాల సంఘం నూతన కమిటీ ఎన్నిక

వెల్గటూర్: మండలంలోని కప్పారావుపేట మాల సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా ఎర్రం తిరుపతి, ఉపాధ్యక్షుడిగా తరాల్ల నవీన్, ప్రధానకార్యదర్శిగా బత్తిని నాగరాజు, కోశాధికారిగా బత్తిని నర్సయ్య, ప్రచార కార్యదర్శిగా తరాల్ల అశోక్, సంయుక్త కార్యదర్శిగా బత్తిని వెంకటేశ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వెల్గటూర్ మాజీ మండలాధ్యక్షుడు మూగల సత్యం మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను విమర్శిస్తే సహించం

మల్యాల: నీతికి, నిజాయతీకి నిలువటద్దమైన రాష్ట్ర ప్రణాళిక బోర్డు సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌ను విమర్శించడం సరికాదని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌కు జగిత్యాల జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.సుభాన్ హెచ్చరించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ఎంపిక చేయడంలో వినోద్ కుమార్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. గోనె ప్రకాశ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, తప్పుడు ఆరోపణలు చేస్తే గుణపాఠం చెబుతామని సుభాన్ హెచ్చరించారు.

రెడ్డిసంఘం భవనానికి భూమి విరాళం

గొల్లపల్లి: మండలంలోని వెన్గుమట్ల గ్రామానికి చెందిన ఎల్లాల నారాయణరెడ్డి తన తల్లిదండ్రులు ఎల్లాల చిన వెంకటరెడ్డి, రాజవ్వ జ్ఞాపకార్థం 10 గుంటల భూమిని స్థానిక రెడ్డిసంఘం భవనానికి విరాళంగా అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం సభ్యులు నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డిసంఘం సభ్యులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

కొండగట్టు: కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న ఐదుగురిని ఆదివారం పోలీసులు అరెస్ట్ చేసి రూ.3080 నగదు స్వాధీనం చేసుకున్నారు. మల్యాల ఎస్సై అశోక్ ఎస్బీఐ ఆనంద్ కానిస్టేబుల్ తిరుమల్ ఎస్బీ రమేశ్ వెంట ఉన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యాకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కొడిమ్యాల ఎస్సై వెంకట్రావు హెచ్చరించారు

ఎన్‌టీఆర్ ఆశయసాధనకు కృషిచేయాలి



కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు

మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/రాయికల్/కోరుట్ల టౌన్: టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయసాధనకు తెలుగు ప్రజలు కృషిచేయాలని టీడీపీ ప్రోగ్రాం కన్వీనర్ మానుక ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఎన్‌టీఆర్ శత జయంతి సందర్భంగా ఆదివారం మల్లాపూర్ మండలకేంద్రంలోని భరతమాత కూడలి వద్ద టీడీపీ జెండా ఆవిష్కరించి కేక్ కట్‌చేశారు.. తెలంగాణలో టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నేతృత్వంలో టీడీపీకి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. ఇబ్రహీంపట్నం మండలకేంద్రంతో పాటు, వేములకుర్తిలో, కొత్త బస్టాండ్ వద్ద టీడీపీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాయికల్ పట్టణంలోని పాతబస్టాండ్‌లో టీడీపీ నాయకులు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరుట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కోరుట్ల సెగ్మెంట్ ఇన్‌చార్జి మానుక ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చెట్ల కొమ్మలు తొలగించండి



జగిత్యాలటౌన్: శివారు కాలనీలపై అన్నిశాఖలతో పాటు విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో జగిత్యాల బల్దియాలోని శివారు కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జగిత్యాల పట్టణంలోని పలువార్డుల్లో ఏపుగా పెరిగిన చెట్లు కరెంటు తీగలకు తగులుతుండడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి చెట్లకొమ్మలు తొలగించి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని శివారు కాలనీల ప్రజలు కోరుతున్నారు.

మహిళలు ఆరోగ్యం, పరిశుభ్రతపై శ్రద్ధచూపాలి



ఏఎన్‌ఎం, ఆశలను సన్మానిస్తున్న సభ్యులు

మల్లాపూర్: మహిళలు ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సర్పంచ్ దనరేకుల మల్లు అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామపంచాయతీలో మహిళలు, కిశోర బాలికలకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లు, ఎంపీటీసీ మామిడి మంజుల, ఉపసర్పంచ్ వేణు, పంచాయతీ కార్యదర్శి నోముల నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు దనరేకుల సంతోష్ యాదవ్, మామిడి లక్ష్మారెడ్డి, సంకోజి రాజేందర్, వార్డుసభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సీఏ, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.